నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

ఆదివారం 8 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 8, 2023



## నవరాత్రులు అమ్మవారి ప్రతిమలు

విజయదశమి పండుగ సందర్భంగా బతుకమ్మతో పాటు నగరంలో జరిగే దుర్గా నవరాత్రుల కోసం ప్రతిమలు సిద్ధమవుతున్నాయి. పాతనగరంలోని మంగళ్‌హాట్‌లో అమ్మవారి ప్రతిమకు హంగులు అద్దుతున్న ఓ కళాకారుడు



## కనువిందు చేసేలా..

ఏ ప్రాంతాన్నీ విస్మరించకుండా నగరంలో అన్ని మూలలా సుందరీకరణ పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే లక్డీకాపూల్ మెట్రో స్టేషన్ వద్ద ట్రాఫిక్ ఐలాండ్ మూలను కూడా వినూత్నంగా తీర్చిదిద్దారు. ఇది చూపరులకు కనువిందు చేస్తున్నది.

## ఉప్పల్ కాంగ్రెస్.. తిప్పలు వేరయా!

నేటికీ ఖరారుకాని కాంగ్రెస్ అభ్యర్థి

ఎవరికి వారే.. యమునా తీరే..

జోరుగా గ్రూపు రాజకీయాలు

అయోమయంలో కాంగ్రెస్ క్యాడర్

14



## ఏటీఎం

నగరంలోకి టీ ఏటీఎం కూడా వచ్చేసింది. ఎల్బీనగర్ బస్ స్టాప్ పక్కన శనివారం ఈ టీ ఏటీఎం ప్రారంభమైంది. వెండింగ్ టెక్నాలజీలో కొత్త ఒరవడి సృష్టించిన హైదరాబాద్‌కు చెందిన జెమ్ ఓపెన్ క్యూబ్ సంస్థ దీనిని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సంస్థ గతంలో గోల్డ్ ఏటీఎంను నగరానికి పరిచయం చేసిన విషయం తెలిసిందే. కాగా, ఈ టీ ఏటీఎంలో కాఫీ, లెమన్‌టీ, బాదం, పాలు, బిస్కెట్స్, వాటర్ బాటిల్ అందుబాటులో ఉంటాయి. 24 గంటలూ అందుబాటులో ఉంటుంది. క్యూఆర్ కోడ్‌పై స్కాన్ చేసి ఆప్షన్స్ ఆధారంగా ఆపరేట్ చేస్తే మనకు కావాల్సినవి వచ్చేస్తాయి. ఈ కార్యక్రమంలో జెమ్‌ఓపెన్ క్యూబ్ సీఈఓ వినోద్ కుమార్, డైరెక్టర్ వెంకటేశ్ యాదవ్, త్రిలోచనద తదితరులు పాల్గొన్నారు.

**- సిటీబ్యూరో, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ):**

# సంక్షేమం జోరు అభివృద్ధి హోరు



గత నెల రోజుల్లోనే వేల కోట్లు విలువ చేసే పనులు

డబుల్ బెడ్రూం ఇండ్లు.. మూసీ సుందరీకరణ

ఐటీలో కొత్త కంపెనీలు.. ఔటర్‌పై సైకిల్ ట్రాక్

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో జాతరను తలపిస్తున్న నగరం

రోజూ పదుల కొద్దీ కార్యక్రమాల్లో పాల్గొంటున్న నగర ప్రజా ప్రతినిధులు

సెంటర్ స్ప్రెడ్‌లో..

**నగరవాసులకు** ఓ వైపు విశ్వనగర స్థాయి మౌలిక వసతులు కల్పిస్తూనే మరో వైపు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించే విధంగా తెలంగాణ ప్రభుత్వం గత తొమ్మిదిన్నరేండ్లుగా చేస్తున్న అభివృద్ధి యజ్ఞం కొనసాగుతునే ఉన్నది. సంక్షేమ పథంలో భాగంగా నిరుపేదలు ఆత్మగౌరవంతో బతికేలా డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఐటీ రంగంలో మరింత అభివృద్ధి సాధించే కొత్త కంపెనీలు, ఆహ్లాదకరమైన జీవన శైలి కోసం ఔటర్‌పై సైకిల్ ట్రాక్, నగరానికి తలమానికంగా మార్చేలా మూసీ సుందరీకరణ...ఇలా బహుముఖ ప్రణాళికలకు శ్రీకారం చుడుతూ అమలు చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం దూసుకుపోతున్నది. నగరాన్ని బెస్ట్ లివింగ్ సిటీగా మార్చే క్రమంలో భాగంగా..గత నెల రోజుల్లోనే వేల కోట్ల విలువ చేసే అభివృద్ధి పనులకు పునాది రాయి పడింది. మరికొన్ని ప్రారంభం కూడా జరిగాయి. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని, సబిత, మహమూద్ అలీ, మల్లారెడ్డి సహా నగర ఎమ్మెల్యేలు విరామం లేకుండా చేస్తున్న ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో గ్రేటర్ హైదరాబాద్‌లో జాతర వాతావరణం నెలకొన్నది. అనతి కాలంలోనే కండ్ల ముందు నగర రూపు రేఖలు ఊహించనిరీతిలో మారుతుండటంతో నగరంలో ఏ మూలకు వెళ్లినా ప్రజల్లో అభివృద్ధిపైనే విస్తృతంగా చర్చ కొనసాగుతున్నది. **- సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ):**



ఇటీవల ఔటర్‌పై ప్రారంభించిన సైకిల్ ట్రాక్



శనివారం సోమాజిగూడలోని విల్లా మేరీ డిగ్రీ కళాశాలలో రిథమ్ ఆఫ్ ఇండియా పేరుతో విద్యార్థులు నృత్యాలతో అదరగొట్టారు. సంగీతానికి లయబద్ధంగా దాండియా ఆడారు.

2



## లష్కర్‌లో గులాబీ ధూంధాం

సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమే

15

ఇప్పటికే నియోజకవర్గంలో రూ.1200 కోట్ల అభివృద్ధి పనులు

క్షేత్రస్థాయిలో ప్రచారం వేగం పెంచిన నాయకులు, కార్యకర్తలు

అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆకట్టుకుంటున్న బృందాలు